**COMMUNIST PARTY OF INDIA (MARXIST)**

**ANDHRA PRADESH COMMITTEE**

H.No. 27-30-3, CPI(M) State Committee Office
Yamalavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

ప్రచురణార్థం/ ప్రసారార్థం :

విజయవాడ,
**తేది: 22 ఫిబ్రవరి, 2018.**

# లాయర్ల అరెస్టుకు ఖండన

ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా రాయలసీమ జిల్లాల్లో న్యాయవాదులను అరెస్టు చేయడాన్ని భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) రాష్ట్ర కమిటీ తీవ్రంగా ఖండిస్తున్నది.

రాష్ట్ర విభజన జరిగి నాలుగేళ్ళు గడిచినా ఇప్పటికీ హైకోర్టు విభజన పూర్తికాలేదు. ఎంతోకాలంగా రాయలసీమలో ప్రత్యేక బెంచ్ ఏర్పాటు చేయాలని ప్రజలు, ప్రజా ప్రతినిధులు డిమాండు చేస్తున్నారు. గత కొద్ది రోజులుగా రాయలసీమలోని న్యాయవాదులంతా హైకోర్టు బెంచ్ రాయలసీమలో ఏర్పాటు కోసం ఆందోళన సాగిస్తున్నారు. ప్రభుత్వం హైకోర్టు విభజనకు, రాయలసీమలో బెంచ్ ఏర్పాటుకు అవసరమైన చర్చలు జరపకుండా శాంతియుతంగా ఆందోళన చేస్తున్న న్యాయవాదులను ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా అరెస్టు చేయడం నిరంకుశ చర్య తప్ప మరొకటికాదు. దీన్ని ప్రజాతంత్ర వాదులంతా ఖండించాలని కోరుతున్నాం. అరెస్టు చేసినవారిని వెంటనే విడుదల చేయాలని, న్యాయవాదులతో చర్చలు జరిపి బెంచ్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాం.

**(పెనుమల్లి మధు)**
రాష్ట్ర కార్యదర్శి